జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

గురువారం | 5 | మార్చి | 2026 ◆ పేజీలు : 3





## డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం... ట్రాఫిక్ ఇన్స్పెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్ధవంతంగా నడపగలుగుతారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలోని ఎంటీఆర్ సర్కిల్ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం

మిగతా 2 లో...



# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా... మట్టా దయానంద్

- డబల్ బెడ్ రూమ్ రక్షణ ఫెన్సింగ్ ప్రారంభించిన మట్టా

**కల్లూరు మార్చి 04 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం కల్లూరు మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. పట్టణంలో చౌదరి భోజనం హోటల్ అధినేత చల్లగుండ్ల వెంకటేశ్వరరావు (చౌదరి బాబు) సొంత నిధులతో నిరుపేదలు నివాసముంటున్న డబల్ బెడ్ రూమ్ సముదాయానికి నాగార్జునసాగర్ కెనాల్ మధ్య ప్రమాదాలు నివారణకు ఏర్పాటు చేసిన రక్షణ ఫెన్సింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్టా మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ అభివృద్ధికి సి సి రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువలు ఏర్పాటు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్లూరు మున్సిపల్ 20 వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి అత్యవసర సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా

మిగతా 2 లో...





## సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సీఎంఆర్ రైస్ డెలివరీ పై గోడౌన్ మేనేజర్ లు, ఎం.ఎల్.ఎస్.పాయింట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ఎస్.డబ్ల్యూ.సి. లకు సరఫరా చేసే ఏసికే సకాలంలో దింపేందుకు అవసరమైన మేర హామాలీ లను ఏర్పాటు చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఆలస్యం కాకుండా రైస్ మిల్లర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. గోడౌన్లకు వచ్చిన స్టాక్ ప్రకారం రైస్ మిల్లర్లకు సరిగ్గా రసీదులను పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గోడౌన్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోతులు నివారణ చేపట్టండి మహాప్రభో

- నివారణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలి డిమాండ్ చేస్తున్న ప్రజలు



**కల్లూరు మార్చి 04 ప్రజా జ్యోతి :** కల్లూరు పట్టణ కేంద్రం అంబేద్కర్ నగర్ కోతులు బెడద రోజురోజుకు పెరుగుతుంది కోతులు గుంపులుగా బయలుదేరి కాలనీల పై విరుచుకుపడుతున్నాయి. ప్రజలపై దాడులు దిగుతూ గాయ పరుస్తున్నాయి. కోతులు భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు కోతులు నియంత్రణ కోసం అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అడవిలో జీవించాల్సిన కోతులు ఊర్ల మీద పడుతూ ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ తో పాటు గుంపులు గుంపులుగా కాలనీలో సంచరిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. బుధవారం అంబేద్కర్ నగర్లోని మద్దెల అంజమ్మ అనే మహిళ తీవ్ర గాయాల పాలు అయింది. కోతులు రోజురోజుకు ఎక్కువ కావడంతో ప్రజలు ఆందోళన గురవుతున్నారు ఇళ్లలోకి

మిగతా 2 లో...

## రేణుక చౌదరి ఎంపీ లాడ్స్ నిధుల నుంచి పాలేరు నియోజక వర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

- రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి , తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి , రేణుకా చౌదరి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు



**తిరుమలాయపాలెం 04మార్చి 2026 (ప్రజా జ్యోతి ):** పాలేరు నియోజకవర్గానికి వారి ఎంపీ లాడ్స్ నిధుల ధ్వార పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాను మొదటి విడతలో 70 లక్షలు మంజూరి చేసి.రెండో విడతలో మరో 15 లక్షలు మంజూరి చేస్తాను అని హామీ ఇచ్చిన గౌరవ రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి , తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు

మిగతా 2 లో...

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా... మట్టా దయానంద్



(మొదటి పేజీ తరువాయి...)

ఉంచుకోవడం మనందరి బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అని పేర్కొన్నారు. కాలుష్యం నివారణకు ప్రతి మహిళ ఇంటికో మొక్కను నాటాలని డబుల్ బెడ్ రూమ్ వాసులను కోరారు. ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన చౌదరి బాబుకు డబల్ బెడ్ రూమ్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కౌన్సిలర్లు పెద్ద బోయిన నరసింహారావు, ఉబ్బన రాంబాబు, బీరవల్లి మాధవ్ గుండ్ల పుల్లారావు, మహిళ కౌన్సిలర్లు భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, ఖమ్మం పాటి రాధా, కిష్టం శెట్టి లక్ష్మీ, జిల్లెల్ల స్వాతి, సీనియర్ కాంగ్రెస్ శ్రేణులు అంకి రెడ్డి సత్యనారాయణరెడ్డి, దామాల రాజు, వేము దినకర్, మేకల రవి డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు ముత్తమాల రాందాస్, కార్యదర్శి లచ్చి రాం, ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం

(మొదటి పేజీ తరువాయి...)

ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించిన ట్లు తెలిపారు.

## కోతులు నివారణ చేపట్టండి మహాప్రభో

(మొదటి పేజీ తరువాయి...)

త్వరపడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో అవి ప్రజలపై దాడులకు దిగుతున్నాయి సగటున రోజు కోతి కాటుకు గురై అధిక సంఖ్యలో ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. ఆస్పత్రులకు వెళ్లి వ్యాక్సిన్ చేయించుకుంటున్నారు. చిన్న పిల్లలు దారి వెంట స్కూళ్లకు వెళ్లాలన్నా పెద్దలు కూడా బయటకు వెళ్లాలన్న కోతులు గుంపులు చూసి ఒకింత వనికి పోతున్నారు. టపాసులు పెద్ద శబ్దాలు చేసిన వాటిని తరిమి వేయలేక నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలని మండలంలో కోతుల నివారణ కోసం అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను బంధించి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. కోతులు వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని. కోతుల భారీ నుంచి రక్షణ కల్పించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

# రేణుక చౌదరి ఎంపీ లాడ్స్ నిధుల నుంచి పాలేరు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

(మొదటి పేజీ తరువాయి...)

రామసహాయం మాధవి రెడ్డి , రేణుకా చౌదరి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, రేణుకా చౌదరి గారికి రాష్ట్ర వ్యాపతం గా నిధుల మంజూరి కొరకు అనేక విన్నపాలు ఉన్నప్పటికీ పాలేరు నియోజకవర్గం పై కన్న తల్లి ప్రేమ ను చూపించి ఇప్పటికే 70 లక్షలు మంజూరి చేసి మరో 15 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరి ఇస్తాను అని హామీ ఇవ్వటం పట్ల హర్షం వ్యక్తం చేసారు.ఎంపీ లాడ్స్ నిధులతో పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మంజూరు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఎంపీ లాడ్స్ నిధుల నుంచి పాలేరు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయి. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, పాఠశాల భవనాలు మరియు ఎల్ ఈడి వీధి దీపాల ఏర్పాటు కోసం ఈ నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. మంజూరైన పనుల వివరాలు కూసుమంచి మండలం – పాలేరు గ్రామం నూకల వీరారెడ్డి ఇంటి వద్ద నుంచి పాలేరు ఫిష్ జంక్షన్ వరకు సీసీ రోడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు.రాసాల గురవయ్య ఇంటి దగ్గర నుంచి ఫిష్ ట్యాంక్ వరకు సీసీ రోడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు.బండ్ల మంగిరెడ్డి ఇంటి దగ్గర నుంచి బండ్ల వెంకట్ రెడ్డి ఇంటి వరకు సీసీ రోడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు.జక్కెపల్లి ఎస్సీ కాలనీ (కూసుమంచి మండలం) ధార చిన్న వెంకయ్య ఇంటి వద్ద నుంచి కోడి రెక్క వెంకన్న ఇంటి వరకు సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.4 లక్షలు.కొండా అచ్చయ్య ఇంటి దగ్గర నుంచి పులిపాటి చంద్రయ్య ఇంటి వరకు సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.4 లక్షలు.ధార రామ్ మూర్తి ఇంటి దగ్గర నుంచి పులిపాటి చంద్రయ్య ఇంటి వరకు సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.4 లక్షలు.పాఠశాలలో అదనపు తరగతి గది మరియు ల్యాబొరేటరీ నిర్మాణానికి రూ.13 లక్షలు. కేశవపురం / జీళ్లచెరువు గ్రామాలు కేశవపురం జనరల్ ప్రాంతంలో ఎల్ ఈడి లైట్ల ఏర్పాటు కోసం రూ.5 లక్షలు. కేశవపురం తండా ఎస్టీ కాలనీలో ఎల్ ఈడి లైట్ల కోసం రూ.5 లక్షలు. నాయకన్ గూడెం గ్రామం (కూసుమంచి మండలం) ధనబోయిన కుమార్ ఇంటి దగ్గర నుంచి మండవ చంద్రకళ ఇంటి వరకు (కొప్పూరి వెంకట్ రెడ్డి కాలనీ) సీసీ రోడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు. మరిపెద్ది రామ్‌బాబు ఇంటి దగ్గర నుంచి మండవ లక్ష్మణ్ ఇంటి వరకు సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.2.5 లక్షలు. వాటం వెంకటమ్మ ఇంటి దగ్గర నుంచి బిట్టు లింగస్వామి ఇంటి వరకు సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.2.5 లక్షలు. తిరుమలయపాలెం మండలం కొత్త తండా గ్రామపంచాయతీలో ఎల్ ఈడి లైట్ల ఏర్పాటు కోసం రూ.4 లక్షలు. చంద్రు తండా గ్రామపంచాయతీలో బోడా వీరకుమార్ ఇంటి నుంచి బోడా వనిత ఇంటి వరకు సీసీ రోడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు. ప్రజలకు ఉపయోగకరం ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడడంతో పాటు పారిశుధ్యం, విద్యా వసతులు మరియు రాత్రి వేళల్లో భద్రత పెరుగుతుందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు, త్వరలోనే పనులను అధికారులు సర్పంచ్ లు కలిసి శంకుస్థాపణలు చేసి ప్రారంభిస్తారు అన్నారు... రేణుకా చౌదరి ఖమ్మం ఎంపీ గా, కేంద్ర మంత్రి గా వున్న సమయం లో పాలేరు నుంచి పర్ణశాల వరకు చేసిన అభివృద్ధి లో భాగం గా పాలేరు పార్క్ ను ఏర్పాటు చేసి పాలేరు కు దేశ స్థాయి లో గుర్తింపు తెచ్చారని , పాలేరు లో మత్యకారుల అభివృద్ధి కోసం ఎంతో చేశారని, సిద్దిలావస్థ లో వున్న నెలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని పునరుద్దరింప జేశారని జిల్లా అభివృద్ధికి రేణుకా చౌదరి గారు చేసిన కృషిని మాధవి రెడ్డి గుర్తు చేశారు.

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటమే ప్రధాన ఎజెండా

- ముస్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత





**మధిర ప్రజా జ్యోతి.** ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటమే ప్రధాన ఏజెండా గా చేసుకొని అనునిత్యం శ్రమిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.ఇటీవల మధిర పట్టణ ప్రజలు ట్యాంక్ బండ్ మీదున్న సమస్యలపై మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతకి వివరించారు.వెంటనే స్పందించిన సుజాత ట్యాంక్ బండ్ పై పారిశుద్ధ్య,చిన్న పిల్లల కోసం స్లైడ్ లు జారుడు బల్లల ,స్వింగ్ లు ఊయలలు సీసాల్వ్ లు తూగుడు బల్లలు మెర్రీ–గో–రౌండ్ లు తిరిగే చక్రాలు ,క్లైంబింగ్ ఫ్రేమ్ లు ఎక్కే పరికరాలు అవుట్ డోర్ గేమ్ పరికరాల మరమతుల పనులను పారిశుద్ధ కార్మికుల చేత చేపట్టించారు.అలాగే మున్సిపల్ కార్మికులు చేపట్టిన పనులను ఆమె దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా సామినేని సుజాత మాట్లాడుతూ,వార్డుల్లో పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా సమస్యలకు వెంటనే స్పందించాలని శానిటేషన్ సూపర్వైజర్ ను,జవాన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వార్డు కౌన్సిలర్ బోడె పూడి రేవతి, సామినేని రామనాథం,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పనులకీ భూమి పూజ చేసిన సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి కృషి తో గ్రామంలోని మిగిలిపోయిన సిసి రోడ్లు మంజూరు కావడం తో బుధవారం అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు జానీ బాషా ఎంపీఓ శ్రీ లక్ష్మి ఉపసర్పంచ్ నందిగం ప్రభాకర్ రావు మరియు పంచాయతీ కార్యదర్శి గోపీచంద్ గారు గ్రామ పెద్దలు నాగిరెడ్డి గారు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి వార్డ్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు వారి వివాహ వేడుకలో మధిర మండల కాంగ్రెస్ నాయకులు



**మధిర ప్రజా జ్యోతి** ప్రజాభవన్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క గార్ల జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి సూర్య విక్రమాదిత్య ను పెళ్లి కుమారుని చేసిన సందర్భంగా నూతన వరుడును ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు భరత విద్యాసంస్థల అధినేత మధిర మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ లను సన్మానించిన చౌదరి బాబు



**కల్లూరు మార్చి 04: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపల్ నూతన పాలక వర్గం చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ ను మరియు మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ల విజయానికి కృషి చేసిన నాయకులను ఘనంగా సన్మానించిన చౌదరి భోజన హోటల్ యజమాని చల్లగుండ్ల వెంకటేశ్వరరావు (చౌదరి బాబు) తన నివాసంలో బుధవారం పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. చౌదరి బాబు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజా అభీష్టం మేరకు మేజర్ గ్రామపంచాయతీ నుంచి కల్లూరు మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి ప్రాముఖ్యతను గుర్తు చేసి కృతజ్ఞతలు తెలిపారు. తొలి నూతన పాలక వర్గాన్ని సత్కరించి అభినందించారు. అనంతరం మూడు నాలుగు వార్డుల సమస్యలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని పర్యటించారు. చైర్మన్ మోహన్ నాయక్ సర్పంచ్ చేసిన అనుభవంతో కల్లూరు మున్సిపాలిటీలో అభివృద్ధిలో కృషి చేస్తారని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కౌన్సిలర్లు భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, కిష్టం శెట్టి లక్ష్మీ, జిల్లెల్ల స్వాతి, ఖమ్మంపాటి రాధా, మరియు పెద్ద బోయిన నరసింహారావు, ఉబ్బన రాంబాబు, బీరవల్లి మాధవ్, గుండ్ల పుల్లారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దామాల రాజు, బంక బాబు, నోటి కృష్ణారెడ్డి, కాటేపల్లి కిరణ్ కుమార్, అప్పోజ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అన్నారు.

# ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి ఎంపీ ఆర్ఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన, జవ్వాజి





**ఎర్రపాలెం, ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు ఎంపీ రేణుకా చౌదరి నిధులతో ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు గ్రామంలో గంగినేని శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కోట కన్నమ్మ మరియు మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ తో కలిసి జవ్వాజి ఆనందరావు ఐదు లక్షల నిధులతో నిర్మించనున్న సి సి రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జువ్వాజి ఆనందరావు, మాట్లా డుతూ ఎర్రుపాలెం మండల అభివృద్ధికి రేణుక చౌదరి గతంలో చేసిన అభివృద్ధి కాక ప్రస్తుతం కూడా అన్ని రంగాలలో అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ గంగినేని సుబ్బారావు, మండల నాయకులు సామినేని చెన్నకేశవరావు ఆవుల గురుబ్రహ్మం జిల్లేపల్లి ప్రసాద్ బాధ సత్యనారాయణ రెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుడుమల శ్రీనివాస్ రెడ్డి మారిపోకు జమలయ్య ఎడ్లపల్లి భరత్ షేక్ బాజీ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు పాల్గొని రేణుక చౌదరి కి జువ్వాజి ఆనందరావుకు కృతజ్ఞతలు తెలిపా రు.సర్పంచ్ కన్నమ్మ స్థానిక పెద్దలు గంగినేని శ్యాం ప్రసాద్ మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ పలు సమస్యలను జువ్వాజి ఆనందరావుతో చర్చించి వారి దృష్టికి తీసు కెళ్లారు జువాజీ ఆనందరావు ఎంపీ రేణుక చౌదరి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందీ ప్ రెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ గంగినేని.సుబ్బారావు మండల నాయకులు సామినేని.చెన్నకేశవ రావు ఆవుల.గురుబ్రహ్మ జిల్లేపల్లి.ప్రసాద్ బాధ.సత్యనారాయణరెడ్డి లక్కిరెడ్డి, శ్రీనివాసరెడ్డి కుడుముల.శ్రీనివాసరెడ్డి మారపోగు.జమలయ్య ఎడ్ల పల్లి. భరత్ షేక్.బాజీ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# యువ సేవా సమితి సేవలు సమాజానికి ఆదర్శం... డాక్టర్ మట్టా

- 1500 మందికి పరీక్ష ప్యాడ్లు పంపిణీ
- హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్

**సత్తుపల్లి మార్చి04(ప్రజా జ్యోతి)**యువసేవ సమితి సేవలు సమాజానికి ఆదర్శనీయమని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ అన్నారు. బుధవారం యువ సేవా సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు 10వ తరగతి విద్యార్థులకు,1500 మందికి 1500 పరీక్ష ప్యాడ్ లను వారి చేతుల మీదుగా యుపిఎస్ రోడ్ లో గల పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా సమితి తరపున ఇలాంటి చక్కటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులకు దోహదచేసినవారు అవుతారని, నిరుపేదలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని, ఆయనను కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండి, ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,బొంతు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు




# ఈ నెల 6న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 6న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ హైదరాబాద్ లో ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు ఫార్మసీ (పిసిఐ) అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 19 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, అలాగే సిఎస్ఏ., జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎస్సెస్సీ,ఇంటర్,ఏదేని డిగ్రీ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి 12 వేల 756 నుండి 14 వేల 500 వరకు వేతనం ఉంటుందని తెలిపారు.మొత్తం 322 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు హైదరాబాద్ లో ఉంటాయని, ఉచిత వసతి కల్పించనున్నట్లు, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# అంబురాన్నింటిన హోలీ సంబురాలు



**నేలకొండపల్లి, మార్చి 4 ప్రజా జ్యోతి:**మండలం లోని మంగాపురం గ్రామంలో బుధవారం హోలీ సంబురాలు తెజవత్ యూత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రిటైర్మెంట్ కండక్టర్ రమణ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక రాణి పాల్గొన్నారు యువత ఆటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరింతలో ఉత్సహాం నడుమ వేడుకలు నిర్వహించారు. గ్రామాలలో యువత, మహిళలు, చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాభరితంగా నిర్వహించారు. యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# అంబురాన్నింటిన హోలీ సంబురాలు





**నేలకొండపల్లి, మార్చి 4 ప్రజా జ్యోతి:**మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజస్థాన్ కు చెందిన యువత ఆటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరింతలో ఉత్సహాం నడుమ వేడుకలు నిర్వహించారు. మంగాపురం, పైనంపల్లి, అజయ్ తండా , రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలో యువత, మహిళలు, చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాభరితంగా నిర్వహించారు. యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు లు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.